## హైదరాబాద్‌లో పట్ట పగలే నడి రోడ్డుపై దారుణ హత్య

**మేడ్చల్ జిల్లా :**జవహర్ నగర్ పరిధిలోని ఫాస్టర్ బిలభాంగ్స్ స్కూల్ ముందు రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకట రత్నం అనే వ్యక్తిని కత్తులతో దారుణంగా హతమార్చిన దుండగులుకుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# రేపటి నుంచి వైన్స్ బంద్



**(డిడి9వార్త):-**ఈ నెల 11న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రేపు సాయంత్రం 5 గంటల నుంచి 11వ తేదీ వరకు వైన్స్, బార్లు, రెస్టారెంట్లు మూసివేయనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఎవరైనా ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## టీజీపీపీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉప్పులేటి నరేష్ నియామకం

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె పవన్ కుమార్**



**మందమర్రి, డిసెంబర్ 8:** తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను టీజీపీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె పవన్ కుమార్ జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ గురుకు లాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న నరేష్ సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన పేద వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాల కల్పన కోసం టీజీపీపీఏ వేదికగా పని చేస్తానని నరేష్ చెప్పారు. గురుకులాల్లో వసతి, భోజనం, మౌలిక వసతులు, బోధన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించిన టీజీపీపీఏ ఫౌండర్లు మోత్కూరి యాదయ్య, అంబాల ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వర్కాల విజయకుమారికి కృతజ్ఞతలు తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులమెరుగుదలకు కలుపుకుని ముందుకు సాగుతానని ఉప్పులేటి నరేష్ పేర్కొన్నారు.

## నిమ్స్‌లో నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన నర్సింగ్ సిబ్బంది

**ఖైరతాబాద్, డిసెంబర్ 8 :** నిమ్స్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో తమ సమస్యలను పరిష్కరించడం లేదంటూ నర్సింగ్ ఉద్యోగులు ఆందోళన బాటపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. నిమ్స్ నర్సెస్ యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్. ఆశాలత, తేజావత్ కృష్ణలు మాట్లాడుతూ ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్స్‌ను నిమ్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదించినా యాజామన్యం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.56 ప్రకారం గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.16లక్షల వరకు పెంచి అమలు చేయాలని, జీవోఎంఎస్ నం. 209 ప్రకారం మూడు నెలల శిశు సంరక్షణ సెలవులను మంజూరు చేయాలన్నారుకానీ, యాజమాన్యం పట్టింపు లేని దోరణి అవలంభిస్తుందన్నారు. నిమ్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు శాశ్వత నియామకాలు చేపట్టాలని, కాంట్రాక్ట్ నర్సింగ్ అధికారులను క్రమబద్ధీకరించాలని, క్లినికల్ నర్సింగ్ అధికారులు, నిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సిబ్బందికి జాతీయ నర్సింగ్ కౌన్సిల్ ప్రకారం సరైన హెూదా కల్పించాలన్నారు. నర్సింగ్ ఉద్యోగులకు సంవత్సరానికి వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలని, సూచించిన మందులను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ కుటుంబీకులకు కూడా నిమ్స్‌లో వైద్య సేవలను పునరుద్ధరించాలన్నారు. మెడికల్ సప్లయిస్‌ను సమృద్ధిగా అందించాలని, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌కు ప్రత్యేక కార్యాలయ గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం నర్సింగ్ అధికారుల్లో కొనసాగుతున్న వ్యత్యాసాన్ని తొలగించాలని, మోడల్ ప్రకారం ప్రమోషన్ విధానం అమలు చేసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

# యూపీఐ పేమెంట్స్ ఎక్కువగా చేస్తుంటారా.. అకౌంట్లు ఖాళీ అవ్వచ్చు.. బీ అలర్ట్..!

**(డిడి9వార్త):-**యూపీఐ, మొబైల్ వాలెట్లు, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ పేమెంట్స్తో క్షణాల్లో పనులు జరుగుతున్నాయి.
అయితే, ఫైనాన్షియల్ టెక్నాలజీ రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిది. జాగ్రత్తగా లేకుంటే పర్సు ఖాళీ అవుతోంది. పాత వాటి గురించి అందరికీ తెలిసిపోవడంతో మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో దోచుకుంటున్నారు. ప్రజల ప్రవర్తనను, నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని సోషల్ ఇంజనీరింగ్ విధానాల ద్వారా మోసగిస్తున్నారు. ఫిషింగ్, నకిలీ మర్చంట్ యాప్లు, సిమ్ స్వాప్ వంటి మార్గాల్లో బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.ఆన్లైన్ చెల్లింపులపై ఆధారపడటం పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి మోసాలపై అవగాహన పెంచుకోవడం అత్యవసరం. నిజానికి డిజిటల్ మోసాలు కొత్తేమీ కాదు. నకిలీ సైట్లు లేదా ప్రేమ పేరుతో వలవేసి మోసాలు చేయడం గతంలో ఉండేది. ఇప్పుడు మోసగాళ్లు కొత్తదారులను ఎంచుకుంటున్నారు. బాధితులకు తెలియకుండానే వారి లాగిన్ లేదా కార్డు వివరాలు తీసుకుని ఖాతాల్లోకి చొరబడుతున్నారు. ఏఐ, జనరేటివ్ టెక్నాలజీ, ఆటోమేషన్ వంటి టెక్నాలజీలతో ఈజీగా సైబర్ నేరాలు చేస్తున్నారు. ఏఐ టూల్స్ ద్వారా క్షణాల్లో లక్షల సంఖ్యలో ఫిషింగ్ ఈ-మెయిల్స్, నకిలీ వెబ్సైట్లు, మోసపూరిత మెసేజ్లను సృష్టిస్తున్నారు.డిజిటల్ అరెస్ట్ అనేది ప్రస్తుతం జరుగుతున్న కొత్త రకం సైబర్ నేరం. నేరగాళ్లు దర్యాప్తు అధికారులమని చెప్పుకుంటూ వీడియో కాల్స్ ద్వారా బాధితులను బెదిరిస్తారు. కేసులంటూ భయపెట్టి డబ్బులు గుంజుతారు. బాధితుడు ఏదైనా లింక్ క్లిక్ చేసినా లేదా కాల్ మాట్లాడినా, వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారు. లేదా నకిలీ వెబ్ పేజీలో లాగిన్ అయ్యేలా చేసి వివరాలు దొంగిలిస్తారు. ఒక రిపోర్ట్ ప్రకారం 2024లో దాదాపు 20 లక్షల సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో నష్టం రూ.1.2 లక్షల కోట్లు దాటవచ్చున్నది ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అంచనా.
కొత్త రకం మోసాలు ఇవే..యూపీఐ రీఫండ్స్, బహుమతులు లేదా అత్యవసర పరిస్థితి అంటూ మోసగాళ్లు 'రిక్వెస్ట్ మనీ' అలర్టు పంపుతారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు పొందవచ్చని నకిలీ కోడ్లు పంపుతారు. కోడ్ స్కాన్ చేస్తే డబ్బులు




జమ కావడానికి బదులు ఖాతాలోంచి కట్ అవుతాయి. క్యూఆర్ కోడ్లు కేవలం డబ్బులు పంపడానికి మాత్రమేనని, తీసుకోవడానికి కాదని చాలా మందికి తెలియదు. దీన్నే మోసగాళ్లు ఆసరాగా చేసుకుంటారు.గూగుల్ పే, ఫోన్పే వంటి పాపులర్ ప్లాట్ఫామ్లను పోలిన నకిలీ యాప్లను తయారు చేస్తున్నారు. ఇవి ఎక్కువగా అనధికారిక యాప్ స్టోర్లలో లేదా తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో కనిపిస్తాయి. వీటి ద్వారా సున్నిత సమాచారాన్ని దొంగిలిస్తారు. గూగుల్పే, యాపిల్యాప్స్టోర్వంటి నమ్మకమైన స్టోర్ల నుంచే యాప్లు డౌన్లోడ్ చేసుకోవాలి. ఎస్ఎంఎస్, ఈ-మెయిల్, వాట్సాప్ ద్వారా బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు లేదా పేమెంట్ సంస్థల నుంచి వచ్చినట్లుగా నమ్మించే మెసేజ్లు పంపుతారు. ఇందులోని లింక్ను క్లిక్ చేయగానే నకిలీ లాగిన్ పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ వివరాలు ఇవ్వగానే సమాచారం చోరీ అవుతుంది. వినియోగదారులను మభ్యపెట్టి కార్డు వివరాలు, ఓటీపీలు, యూపీఐ పిన్లు నమోదు చేసేలా మోసగాళ్లు నకిలీ పేమెంట్ పేజీలను సృష్టిస్తారు. ఆ వివరాలతో అనధికారికంగా కొనుగోళ్లు చేస్తారు.మర్చంట్ ఆన్బోర్డింగ్ మోసాలూ పెరిగాయి. ఈ విధానంలో స్కామర్లు తాము నిజమైన వ్యాపారులమని నమ్మించి నకిలీ పత్రాలతో పేమెంట్ గేట్వేలలో చేరతారు. దొంగిలించిన క్రెడిట్కార్డులతో మోసపూరిత లావాదేవీలు లేదా మనీ లాండరింగ్ చేస్తారు. ఇతరుల గుర్తింపును వాడుకుని వ్యాపారాలు సృష్టించడం, ఖాతాలు తెరిచి మోసపూరిత కొనుగోళ్లు చేసి మాయమవడం వంటివి ఇందులో ఉంటాయి.డిజిటల్ అరెస్ట్ మోసాలు ఇప్పుడు నయా ట్రెండ్. ఈ విధానంలో బాధితులకు వీడియో కాల్స్ వస్తాయి. అవతలి వ్యక్తులు పోలీసు అధికారులమని చెప్పుకుంటారు. మనీ లాండరింగ్, డ్రగ్స్ రవాణా లేదా పన్ను ఎగవేత వంటి నేరాల్లో మీపై కేసు నమోదైందని భయపెడతారు. కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు పంపాలని ఒత్తిడి చేస్తారు. కొంతమంది ఐటీ ఎక్స్పర్టులు కూడా డిజిటల్అరెస్టు బారినపడ్డారంటే మోసగాళ్లు ఎంతలా ఆరితేరారో అర్థం చేసుకోవచ్చు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవి..డిజిటల్ పేమెంట్స్ కాలంలో సురక్షితంగా ఉండాలంటే మోసగాళ్లు మన బలహీనతలను ఎలా వాడుకుంటున్నారో అర్థం చేసుకోవాలి. భారీ లాభాలు వస్తాయని ఆశ చూపి లేదా అధికారులమని చెప్పి భయపెట్టి మోసం చేస్తారు. వీటి నుంచి రక్షించుకోవడానికి అవగాహన పెంచుకోవడం తప్పనిసరి. అనుమానాస్పద కాల్, మెసేజ్ లేదా వీడియో చాట్ వస్తే వెంటనే కట్ చేయాలి. బ్యాంకును సంప్రదించాలి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలి.టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఆన్ చేసుకోవడం, అనుమానిత లింకులపై క్లిక్ చేయకపోవడం, బ్యాంక్ స్టేట్మెంట్లను తరచుగా గమనించడం, క్లిష్టమైన పాస్వర్డు పెట్టుకోవడం ద్వారా డిజిటల్ భద్రతను పెంచుకోవాలి. చాలా పేమెంట్ సెక్యూరిటీ సంస్థలు ఇప్పుడు ఏఐ ఆధారిత ఫ్రాడ్ డిటెక్షన్ వ్యవస్థలను వాడుతున్నాయి. అధికారిక బ్యాంక్ వెబ్సైట్లు, మర్చంట్ వెబ్సైట్లు, వెరిఫైడ్ కస్టమర్ కేర్ నంబర్లు, నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలి.

## అయ్యప్ప ఆలయ 11వ వార్షికోత్సవముకు హాజరు

**- అయి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.**







**బజార్ హత్నూర్, డిసెంబర్ 8(డిడి9వార్త):-**
ఇచ్చోడలోని అయ్యప్ప ఆలయ 11వ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం రోజు భక్తులు ఘనంగా చేశారు. ఈ వార్షికోత్సవములో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్పాల్గొనిఅయ్యప్ప స్వామికి పూజలు చేశారు.ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు అన్నదానం నిర్వహించిన మౌనిక - అనిల్లను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు.అనంతరం ఇచ్చోడగ్రామస్తులు,గోల్డెన్ లీఫ్ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఆలయ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు,మండల నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అనుచరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో శాస్త్ర విజ్ఞానోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు కిట్ల పంపిణీ**
**- విజ్ఞాన దృక్పథం పెంపొందించే కార్యక్రమాలు అభినందనీయం**
**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్**

**మందమర్రి, డిసెంబర్ 8:**
విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో శ్రీ చైతన్య పాఠశాల మందమర్రి బ్రాంచ్‌లో నాసా ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాసా ప్రోగ్రామ్‌లో పాల్గొన్న విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతో పాటు శాస్త్రీయ ఆలోచనలు, పరిశోధనా దృక్పథం కలిగించే కార్యక్రమాలు నిర్వహించడం పాఠశాలల ముఖ్య బాధ్యతగా



మారిందని అన్నారు. చిన్న వయసులోనే నూతన ఆలోచనలకు ప్రోత్సాహం లభిస్తే భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలు వెలువడతారని పేర్కొన్నారు.శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించే ఒదుకు ఇలాంటి విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొం టూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ఎస్.ఐ రాజశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్, అకాడమిక్ డీన్ కె. రవికుమార్, ప్రైమరీ ఇంచార్జ్ ఎన్. సునిత, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ ఎ. తిరుమల, నాసా ఇంచార్జ్ అదితి పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## ప్రశ్నించే జర్నలిజానికి లెజెండ్రీ గుర్తింపు

**- ప్రజల గొంతుగా నిలిచిన జర్నలిస్టులకు జాతీయ సన్మానం**





**మందమర్రి, డిసెంబర్ 8:**
దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలుగు సాంస్కృతి-సాహితీ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జర్నలిజం విభాగానికి గాను రెండువేల ఇరవై ఐదు సంవత్సరానికి సంబంది .ంచిన లెజెండ్రీ పురస్కారాలను మందమర్రికి చెందిన జర్నలిస్టులు మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతికుమార్ అందుకున్నారు. ప్రశ్నించే జర్నలిజాన్ని నిరంతరం కొనసాగిస్తూ ప్రజల గొంతుగా నిలిచినందుకు, ప్రజా సమస్యలను నిజాయితీగా వెలుగులోకి తీసుకువచ్చినందుకు ఈ జాతీయస్థాయి సన్మానం లభించింది. ప్రాంతీయ స్థాయిలోని సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళ్లడంలో వారు పోషించిన పాత్రను పురస్కార కమిటీ ప్రత్యేకంగా ప్రశంసించింది. వృత్తిపరమైన నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతను సమపాళ్లలో నిర్వర్తిస్తూ జర్నలిజాన్ని ప్రజాసేవగా కొనసాగిస్తున్నారని పేర్కొంది. నిజాయితీకి ప్రతీకగా నిలిచిన వారి పాత్రకు న్యూఢిల్లీ వేదికపై ఘన గౌరవం దక్కిందని నిర్వాహకులు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటంతో కలం నడిపిన విధానానికి ఈ పురస్కారం సాక్ష్యంగా నిలిచిందన్నారు. కలానికి కిరీటంగా, జర్నలిజానికి గౌరవంగా ఈ గుర్తింపును అభివర్ణించారు. పురస్కారం స్వీకరించిన సందర్భంగా మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతికుమార్ మాట్లాడుతూ ఇది తమ వ్యక్తిగత విజయం కాదని, ప్రజలకు మరియు బాధ్యతాయుత జర్నలిజానికి దక్కిన గౌరవమని తెలిపారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అన్యాయంపై కలం ద్వారా స్పందిస్తూ ప్రజల పక్షాన నిలబడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మందమర్రి ప్రాంతానికి చెందిన జర్నలిస్టులకు జాతీయస్థాయిలో లెజెండ్రీ పురస్కారాలు లభించడం స్థానిక మీడియా వర్గాల్లో హర్షాతిరేకాలను కలిగించగా, యువ జర్నలిస్టులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

